ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్స్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం, డిసెంబర్ 26, 2025 పేజీలు: 5




**కామారెడ్డి, (ప్రజాజ్యోతి)** యాసంగి సీజన్ ఆరంభం కావడంతో రైతు భరోసా కింద ప్రభుత్వం అందజేసే పెట్టుబడి సాయం ఎప్పుడు వస్తుందా అని రైతులు ఎదురు చూస్తున్నారు. రైతు భరోసా కోసం రాష్ట్ర వ్యాప్తంగా యాసంగిలో పంట సాగు భూములను శాటిలైట్ మ్యాపింగ్ పూర్తి చేయాల్సి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించడంతో అసలు ఈ సీజన్‌కు రైతుభరోసా డబ్బులు ఇస్తారా లేదా అనే అనుమానాలు నెలకొన్నాయి. యాసంగి సీజన్ ఆరంభమై నెల రోజులు కావస్తున్నది. ఇప్పటి వరకు ప్రభుత్వం రైతుభరోసా గురించి ప్రస్తావించక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.రాష్ట్రంలో పట్టా భూములు కలిగిన రైతులకు ప్రతీ సీజన్‌కు పెట్టుబడి సాయాన్ని అందించాలని గత ప్రభుత్వ హయాంలో 2018 యాసంగి సీజన్ నుంచి రైతుబం?ధు పథకాన్ని తీసుకవచ్చారు. మొదట ఈ పథకం ద్వారా ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున అందజేయగా, ఆ తర్వాత సీజన్ నుంచి 5 వేల రూపా యలకు పెంచారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే రైతుభరోసా పథకం కింద ఎకరానికి రెండు పంటలకు -మిగతా 2లో..




# ప్రతి నెల 150 కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ

- ఈ సంవత్సరం రూ. 3 కోట్ల విలువైన 1834 ఫోన్స్ రికవరీ
- స్పెషల్ డ్రైవ్ ద్వారా 112 ( విలువ సుమారు 18 లక్షలు) పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ - జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,

2 లో




# గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు



**నిజామాబాద్, (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. కొడంగల్‌లో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రాజకీయాల కంటే గ్రామ అభివృద్ధి ముఖ్యం అని నొక్కి చెప్పారు. ఎన్నికల సమయంలో పార్టీల పరంగా విభేదాలు ఉన్నప్పటికీ, గెలిచిన తర్వాత అందరూ కలిసికట్టుగా గ్రామ పురోభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవ చేసేందుకు సర్పంచ్ పదవి ఒక గొప్ప వేదిక అని, ఈ ఐదేళ్ల కాలాన్ని గ్రామ రూపురేఖలు మార్చేందుకు ఉపయోగించుకోవాలని -మిగతా 2లో..

# గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు

ఆయన హితవు పలికారు.గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రేవంత్ రెడ్డి కీలక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. కొత్త ఏడాది కానుకగా రాష్ట్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షల చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులు నేరుగా గ్రామ అవసరాల కోసం వినియోగించుకోవచ్చని, తద్వారా చిన్న చిన్న పనుల కోసం ఉన్నతాధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను కేటాయిస్తోంది.

ఈ నిధులను అత్యంత పారదర్శకంగా, ప్రజావసరాలకు అనుగుణంగా వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. గ్రామాల్లో మురుగునీటి పారుదల, తాగునీటి సరఫరా, వీధి దీపాలు మరియు పారిశుధ్యం వంటి కనీస మౌలిక వసతుల మెరుగుదలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్‌లను కోరారు. "గ్రామమే దేశానికి వెన్నెముక" అన్న గాంధీజీ మాటలను స్మరిస్తూ, ప్రతి గ్రామం ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దబడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వమిచ్చే నిధులతో పాటు, ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసుకుంటూ గ్రామ ఆస్తులను సృష్టించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# ప్రతి నెల 150 కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ

కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 25. (ప్రజాజ్యోతి)

సెల్ ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదని, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ%
%ప్రస్తుతం మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యావసరంగా మారిందని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్లు, సోషల్ మీడియా అకౌంట్లు, వ్యక్తిగత ఫోటోలు వంటి కీలకమైన డేటా ఉంటుందని అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడం అనేది కేవలం పరికరాన్ని కోల్పోవడమే కాకుండా, వ్యక్తిగత మరియు ఆర్థిక భద్రతకు కూడా ప్రమాదంగా మారుతుందని పేర్కొన్నారు.
మొబైల్ ఫోన్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని, సిమ్ కార్డ్‌ను బ్లాక్ చేసి అదే నంబర్‌తో కొత్త సిమ్ తీసుకోవాలని సూచించారు. అనంతరం సిఈఐఆర్ వెబ్‌సైట్‌లో ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్‌ను సులభంగా గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.
జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఆరుగురు కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిరంతరంగా మొబైల్ రికవరీ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.
ఈ బృందం ద్వారా ప్రతి నెల 150కు పైగా మొబైల్ ఫోన్లు రికవరీ చేస్తున్నామని, ఈ సంవత్సరం ఇప్పటివరకు సుమారు రూ. 3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశామని పేర్కొన్నారు.
ఇటీవల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 15 రోజుల్లో 112 మొబైల్ ఫోన్లు (సుమారు ?18 లక్షల విలువ) రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.
సిఈఐఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 4,281 మొబైల్ ఫోన్లు (సుమారు ?6.85 కోట్ల విలువ) రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని ఎస్పీ వివరించారు.
ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో విశేష ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృంద సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు.
ఇప్పటివరకు రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల వివరాలు సంబంధిత బాధితులకు తెలియజేయబడతాయని, వారు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఆర్ఎస్ఐ బాలరాజు(ఫోన్: 8712686114) ని సంప్రదించి అవసరమైన ధృవపత్రాలు చూపించి తమ మొబైల్ ఫోన్లను స్వీకరించవచ్చని తెలిపారు.
మొబైల్ ఫోన్ల ద్వారానే సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని జిల్లా పోలీసులు సూచించారు.

# ఈనెల 28 న జరిగే గొర్రెపాటి మాధవరావు స్మారకోపన్యాస సభ



**నిజామాబాద్ డిసెంబర్ 25:**
ఈనెల 28 న జరిగే మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా "స్మారకోపన్యాసం " సభను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు మల్లికార్జున్ ,ఆకుల అరుణ, జన్నారపు రాజేశ్వర్ లు కోరారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో PDSU - PYL- POW - IFTU - AIKMS%ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుట్టలో గొర్రెపాటి మాధవరావు స్మారకోఉపన్యాస సభ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది .ఈ సభకు ముఖ్య వక్తలుగా నల్సార్ న్యాయ శాస్త్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణ దేవరాజు ,మానవ హక్కుల వేదిక (%ఎ=ఖీ%) ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు జీవన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు యం.రాజేందర్ రెడ్డి, జంపాలా చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ట్రస్టీ ఆకుల పాపయ్య, నిజామాబాద్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఆకుల రమేష్, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ల సాయిరెడ్డి హాజరవుతారని తెలిపారు. మాధవరావు హక్కులు లేని అణిచివేతకు గురయ్యే వర్గాల పట్ల ఆరాటాన్ని తన జీవిత ఆచరణలో భాగం చేసుకున్నారు. ఎన్నో ఎన్కౌంటర్ హత్యలు, లాకప్ మరణాలను పరిశీలించి అవి ఎట్లా చట్ట వ్యతిరేకమో విశ్లేషించాడు. కోర్టుల్లో వాటిని సవాల్ చేసి దేశంలో అర్దుగా నమోదయ్యే ఎన్కౌంటర్ మృతుల కుటుంబాలకు పరిహారం ఇచ్చే తీర్పులను రాబట్టాడు. తన జీవితాంతం హక్కుల అణిచివేత కు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేశాడు. మానవ హక్కుల సంస్కృతి మానవాళి నిజమైన అభివృద్ధి అని నమ్మి పనిచేశాడు. కావున ప్రజాస్వామ్యవాదులు, కార్మికులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు ఈ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సాయిరెడ్డి, జి పి గంగాధర్,సాయినాథ్,దాసు, గంగాధర్, మోహన్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరైనారు.

# రైతుభరోసా కోసం నిరీక్షణ..!

కలిపి 15 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయా న్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా నిలిచిపోయిన రైతుబంధు పథకం డబ్బులను 2024 జనవరిలో రైతుల ఖాతాల్లో జమ చేసింది. అదే ఏడాది వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించ లేదు. 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేశారు. ఈ ఏడాది జనవరిలో రైతుభరోసా పథకాన్ని ఆరంభించి నప్పటికీ, 3 ఎకరాల భూములు కలిగిన వారికి మాత్ర మే రైతు భరోసా పథకం డబ్బులను రైతుల ఖాతాల్లో వేశారు. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా కాకుండా ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున మాత్రమే ఇచ్చారు. ఈ యాసంగి సీజన్‌కు సం బంధించి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయండి

**టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్**



**నిజామాబాద్ డిసెంబర్ 25:**
ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ప్రభుత్వ ముఖ్య సలహాదారులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ని ఆయన స్వగృహం నిజామాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వివరించినట్లు టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ తెలిపారు.ఇందుకు సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.సుదర్శన్ రెడ్డి కి టీఎన్జీవోస్ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ వీరితో తోపాటు అర్బన్ కార్యదర్శి మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి తదితరులు వున్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

**నిజామాబాద్ డిసెంబర్ 25:**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామ శివారులో గల కొలిప్యాక మల్కా గౌడ్ వ్యవసాయ పొలంలో అన్నపూర్ణ కాలనీ గ్రామం సరిపల్లి తాండ గ్రామపంచాయతీ కి చెందిన రైతు బోధాస్ నర్సయ్య 43 విద్యుత్ షాక్ తగిలి చనిపోయినట్లు స్థానిక ఎస్సై జె రామకృష్ణ తెలిపారు. మృతుని భార్య బోదాసు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఎన్నికల పోటీ వస్తువుల పంపిణీ తో నిరసన





**రామారెడ్డి డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండలం, ఉప్పల్వా యి గ్రామంలో పంచాయతీ ఎన్నికల లో పోటీ చేసి ఓటమి చెందిన మహిళ వినూత్నంగా ఓటర్లకు ఖర్చుపెట్టిన అంశాలపై మద్యం పంపిణీ కి సంబంధించిన విషయంపై విమర్శలు వెల్లువ గ్రామపంచాయతీ చేరింది. ఉప్పల్వాయి గ్రామంలో 2వ వార్డు మెంబర్ పోటీ చేసిన మహిళ ఓడిపోయాక ఆగ్రహం తో పాటు ప్రతిరోజు ఉదయం ఇంటి ముందు తిట్ల, అసభ్య పదాలు, భూతు మాటలతో గ్రామస్తులను నానారకాలుగా మాటలతో ఇబ్బంది చేయడం వలన అదే వార్డు కు చెందిన మహిళలు పంచాయతీ కార్యాలయం ముందు కల్లు ప్యాకెట్లు, బీర్ సీసాలు, చీరలు పట్టుకొని ఆందోళన చేశారు. ఈ మహిళ పోటీకి లక్షల రూపాయలు ఖర్చు చేసి ఓట్లు కొనుగోలు చేసినట్టు స్థానికులు ఆరోపిస్తున్నా రు. గెలవకపోతే తిరిగి ఇవ్వాలని ఉద్దేశంతో ?ఎవరైతే డబ్బులు పంచారో వాళ్లకు తిరిగి వారి పంపిణీ చేసిన వస్తువులను గ్రామపంచాయతీ ముందు పెట్టి వెళ్లారు. గ్రామ పంచాయతీ ఆవరణలో మద్యం బాటిల్స్‌తో నిరస న తెలిపి వదిలేసి వెళ్లిపోయారు. ఈ వింత చూసి అందరూ ఆశ్చర్యపోయరు. రాష్ట్ర వ్యాప్తం గా పంచాయతీ ఎన్నికల్లో ఇలాంటి విచిత్ర ఘటన లు చాలా అరుదుగా కనిపిస్తాయి. ఓడిపోయిన తర్వాత ఆందోళనలు, తిట్లు గ్రామ ప్రజలు తట్టుకోలేక ఇలాంటి వారు మరోసారి పోటీ చేయకూడదని నానారకాలుగా మాట్లాడుకోవడం జరుగుతుంది.

# హైకోర్టుస్టేతో అధికార దాహం

## నల్లవెల్లి అశోక్‌పై కాంగ్రెస్ ఆరోపణలు



**రాజంపేట డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**
ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాలను రద్దు చేస్తూ ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ, రాజంపేట సహకార సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్ కావాలనే హైకోర్టు ద్వారా స్టే తెచ్చుకొని అధికార దాహంతో వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్. యాదవ రెడ్డి ఆరోపించారు. గురువారం రాజంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సంఘాల రద్దును జీర్ణించుకోలేకనే నల్లవెల్లి అశోక్ హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకొని అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. పాలకవర్గంలో 13 మంది సభ్యులు ఉండగా, 12 మందికి మాత్రమే స్టే తీసుకురావడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. మిగతా ఒక సభ్యుడైన వజహత్ అలికి స్టే తీసుకురాకపోవడం గతంలో పెట్టిన అవిశ్వాసానికి ప్రతీకారమేనని ఆరోపించారు. గతంలో చైర్మన్‌కు సస్పెన్షన్ ఆర్డర్లు జారీ అయినప్పటికీ జిల్లా అధికారులను తప్పుదోవ పట్టించి కోర్టు ద్వారా స్టే తెచ్చుకొని పదవిలో కొనసాగాలని చూసారని, ఇప్పుడు ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత కూడా మళ్లీ స్టే తెచ్చుకొని అధికారంలో ఉండాలనుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ వ్యవహారాన్ని జిల్లా సహకార అధికారితో పాటు షబ్బీర్ అలీ ద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో సహకార సంఘం డైరెక్టర్లు జూకంటి సుధాకర్ రెడ్డి, వజహత్ అలీ, శ్రీరామ్ సురేష్, రాజంపేట గ్రామ అధ్యక్షులు బెస్తా చంద్రం, మాజీ సహకార సంఘం అధ్యక్షులు బాలకిషన్, యూత్ అధ్యక్షులు కృష్ణారావు, రాజంపేట ఉపసర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు హైమద్ అలీ, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆముద నాగరాజ్, మేకల నర్సింలు, అంద్యాల సురేష్, పందుల స్వామి, దుర్గం తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట శివారులో జూదంపై పోలీసుల దాడి

**రాజంపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల కేంద్ర శివారులో గురువారం సాయంత్రం జూదం ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయాన్ని ఎస్సై రాజు వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు దాడి నిర్వహించిన పోలీసులు జూదంలో పాల్గొంటున్న ఏడుగురిని పట్టుకొని వారి వద్ద నుంచి రూ.44,770 నగదు, ఆరు బైకులు, ఏడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



## బీబీపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 25**
బీబీపేట మండల కేంద్రంలోనీ బెతేల్ చర్చిలో పాస్టర్ కృపానందం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ కృపానందం వచ్చిన క్రీస్తు భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట నూతన సర్పంచ్ ఏదుళ్ళ సాత్విక సాయి, మాజీ జడ్పీ చైర్మన్ ప్రేమ్ కుమార్, యాడవరం సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డిలు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యేసు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు గుడివెనక తండ క్రీడాకారిణి ఎంపిక




**గాంధారి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు గాంధారి మండలంలోని గుడివెనక తండకు చెందిన క్రీడాకారిణి సుచరిత ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఈ నెల 22న కామారెడ్డి జిల్లా ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో సుచరిత అద్భుత ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 25 నుంచి 28 వరకు కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీల్లో కామారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహించనుందని పేర్కొన్నారు. సుచరిత ప్రస్తుతం మేడ్చల్ జిల్లా చేగుంటలోని క్రీడా పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నట్లు వివరించారు. గిరిజన తండా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గుడివెనక తండాకు గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మరాజ్, రంగ వేంకటేశ్వర గౌడ్, ఎస్జీఎఫ్ కార్యదర్శి హీరాలాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, గుడివెనక తండ సర్పంచ్ రవి నాయక్, ఉపసర్పంచ్ సంతోష్ సుచరితను అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరుగైన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## గౌరారం గ్రామ నూతన పాలకవర్గానికి సన్మానం



**గాంధారి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ పాలకవర్గాన్ని శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ధర్మకర్తలు అరుణ రెడ్డి, దుర్గ రెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల నమ్మకం, విశ్వాసంతో ఎన్నికైన మీరు గ్రామ అభివృద్ధి దిశగా పనిచేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచేలా, ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించేలా పాలకవర్గం ముందుకు సాగాలన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గౌరారం గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రామారెడ్డి డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నారం గ్రామంలోని చర్చిలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ ఆదేశాల మేరకు అన్నారం గ్రామ సర్పంచ్ లతా శ్రీనివాస్ ఉపసర్పంచ్ దయానంద్ లు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సల్మాన్ వార్డ్ మెంబర్ సుజాత దేవదాస్.కీసర లక్ష్మణ్యా.డలి ఎల్లం,కాంగ్రెస్ నాయకులు తాహెర్, మైస గౌడ్, షాదుల్,బలరాం, బాలనర్సు,బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరాధ్యదైవం - కామ్రేడ్ కేవల్ కిషన్

**డిసెంబర్ 26న,65వ వర్ధంతి సందర్భంగా డా.పోలం సైదులు**

**రామారెడ్డి డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

భక్తులు వారికోరికలు నెరవేరేందుకు దేవుళ్లకు పూజలు చేయడం సహజం.ప్రధాన ఆలయాలు కలిగినచోట ఏడాదికోసారైనా ఒక ప్రత్యేకరోజున జాతరలను నిర్వహించడం అనేది కూడా సర్వసాధారణం.కానీ సమాజంలో మనుషులను సైతం దేవుళ్ళగా కొలవడమనేది చరిత్రలో కొన్నిశతాబ్దాల క్రితం జరిగిన వీరోచిత పోరాటపటిమస్ఫూర్తిగా నిలిచిన “సమ్మక్క సారక్క” ల విగ్రహ ప్రతిష్టాపన,జాతరను ప్రతి రెండుసంవత్సరాలకోసారి మేడారంలో చూడవచ్చు.కానీ ప్రస్తుతకాలంలో 20వ శతాబ్దానికి చెందిన ఒకవ్యక్తిని దేవుడిగా ఆరాధిస్తూ,కొలుస్తూ డిసెంబర్ 26న ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా జాతర జరుపుకోవడమనేది ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుందనడంలో ఎలాంటి అనుమానమక్కరలేదు.

మెదక్ జిల్లాలోగల చిన్నశంకరంపేట మండలం,తురకల మందాపూర్ గ్రామంలో ముదిరాజుకులానికి చెందిన కేవల్ నారాయణ,మున్నాభాయ్ దంపతులకు 1922 మే10న కేవల్ కిషన్ జన్మించారు.అప్పటికే వీరి కుటుంబం విద్య,ఆర్థికరంగాలలో అగ్రగామిగా ఉండేది.భూస్వామి కుటుంబానికి చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డ కేవల్ కిషన్ తన ఉన్నత విద్యాభ్యాసాన్ని మెదక్ లో పూర్తిచేసి,పైచదువుల నిమిత్తం బిఏ చేయడానికి హైదరాబాద్ వచ్చి ఉస్మానియా యూనివర్సిటీలో చేరి పూర్తిచేయడమే కాకుండా,టాపర్ గా నిలవడమనేది ఆయనకున్న జ్ఞానానికి నిదర్శనమని తెలుస్తుంది.అదేక్రమంలో విద్యార్థిదశలోనే కమ్యూనిస్ట్ ఉద్యమకారులతో పెంచుకున్న పరిచయాలు తనమార్గాన్ని ప్రజా ఉద్యమాలవైపు మళ్ళడానికి దోహదపడ్డాయని చెప్పవచ్చు.ఆసమయంలోనే మెదక్ జిల్లాప్రాంతంలో పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలపై జమీందార్ల ఆగడాలకు అడ్డూలేకుండా ఉన్నసమయంలో ఆ ప్రజలను చైతన్యపరుస్తూ,ఒక్కటిగా సంఘటితం చేస్తూ,తమ హక్కులసాధనకై ప్రజాపోరాటాలు చేయడానికి బీజం వేశారంటే పేదలపై ఆయనకున్న మక్కువ ఎలాంటిదో తెలియకనే తెలుస్తుంది.అదేక్రమంలో ప్రజాబలంతో నిజాం సర్కార్ ను గడగడలాడిస్తూ,భూపోరాటంలో భాగంగా “దున్నేవాడికే భూమి” అంటూ ముందుగా తనభూమిని పేదలకు పంచి,భూస్వాములపై పోరాటాలుచేసి,ఆ భూములను లాక్కుని కులమతాలకతీతంగా పేదప్రజలకు పంచి వారిపాలిట కంటికి కనిపించే ఆరాధ్యదైవంగా మారాడనడంలో ఏలాంటి ఆశ్చర్యం అక్కర్లేదు.1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చాకసైతం తనపంథానలాగే కొనసాగిస్తూ,అవసరానికనుగుణంగా అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీపై పోరాడుతూ,కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో కీలకంగా చురుకైనపాత్ర పోషించిన ఘనత కామ్రేడ్ కేవల్ కిషన్ కు దక్కిందనడంలో ఎలాంటి అవాస్తవం లేదు.స్వాతంత్రంవచ్చిన దశాబ్దం తర్వాత వాళ్ళ అమ్మ కేవల్ మున్నాభాయ్ 1957 నుండి 1972 వరకు అంటే మూడుపర్యాయాలు మెదక్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి,నగరాభివృద్ధిలో తనదైన శైలిలో పాటుపడుతూ,పేదప్రజలను తమ కుటుంబసభ్యులుగా చూసుకుంటూ వారి అభ్యున్నతికి వీరి కుటుంబమంతా వెన్నుదన్నుగా ఉండటం కేవలం వీరి కుటుంబానికే చెందిందని చెప్పవచ్చు.

కేవల్ కిషన్,ఆనందిదేవిని వివాహం చేసుకున్న తర్వాత,తనఅర్ధాంగి సైతం భర్త అడుగుజాడల్లో నడుస్తూ,ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ పేద,పీడిత ప్రజల విముక్తికోసం చేసే పోరాటంలో భాగం పంచుకున్నారు.1948 సెప్టెంబర్ 17న “ఆపరేషన్ విజయ్” ద్వారా స్వతంత్ర సంస్థానంగా ఉన్న నిజాం భూభాగాన్ని (తెలంగాణ ప్రాంతం) భారతదేశంలో విలీనం చేసుకున్నతర్వాత,దేశంలో మొట్టమొదటగా 1950లో జరిగిన సాధారణఎన్నికలలో ఆనందిదేవి మెదక్ ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొంది 1950 నుండి 1962 వరకు మూడు పర్యాయాలు ప్రజలకు తనసేవలు అందించి,ఆంధ్రప్రాంతంలో గల ఉక్కుపరిశ్రమను కాపాడుటకు కమ్యూనిస్టుపార్టీ తీసుకున్న నిర్ణయంలో భాగంగా “విశాఖఉక్కు - ఆంధ్రులహక్కు” అనే నినాదంతో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఘనత ఆమెకే దక్కుతుంది.రాజీనామా చేసినతర్వాత తనభర్త అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు ఎంతో భరోసానిచ్చారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.



తాను ఒక్కరుమాత్రమే కాకుండా తన కుటుంబాన్ని,ఆస్తినిసైతం పేదలకు త్యాగంచేయడం లాంటి సంఘటనలు చరిత్రలో అరుదుగా టకనిపిస్తుంటాయి.అందులో ముదిరాజ్ ముద్దుబిడ్డ ఇంత ఘనకీర్తి సాధించడమనేది జాతిఅదృష్టంగా భావించక తప్పనిపరిస్థితి.పేదలకు భూములు పంచిపెట్టడమే కాకుండా అనేక పోరాటాలుచేయడం,అందులోభాగంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను చైతన్యంచేస్తూ,అప్పటి పాలకులకు శత్రువుగా మారిన కామ్రేడ్ కేవల్ కిషన్ 1960 డిసెంబర్ 26న మాసాయిపేటలో కార్యకర్తల సమావేశం నిర్వహించి,తనసహచరుడు లక్ష్మయ్యతో కలిసి బైక్ పై మెదక్ వస్తుండగా,మెదక్ చేగుంట ప్రధానరహదారి పొలంపల్లి చౌరస్తాలో లారీతో ఢీకొట్టి హత్యచేయించారని ప్రజలు నమ్ముతూ ఉంటారు.

ఆయన కమ్యూనిస్టుగా దేవుడిని కొలిచేవారో లేదోకానీ ఇక్కడిప్రజలు మాత్రం ప్రమాదానికిగురై తుదిశ్వాస విడిచిన పొలంపల్లి చౌరస్తాలో ఆయనకు గుడినిర్మించి ఆయన ప్రతిమకు ప్రతియేటా వర్ధంతిరోజున పూజలుచేయడం,ఎద్దుల బండ్లతో చుట్టూరతిప్పుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలవడం ఒక్కెత్తయితే,విభిన్నకులాలకు చెందిన ప్రజలు వారి చంటిపిల్లలకు తలనీలాలుతీసి కిషన్,కిషనమ్మ అనేపేర్లను నామకరణం చేయడం చూస్తుంటే,ప్రజల్లో ఆయనమీద గల ప్రేమ ఎలాంటిదో తెలియకనే తెలుస్తుంది.అలాగే దొరలు,జమిందారుల ఆగడాలను ఎదుర్కొని నిజాంనవాబుల పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన కేవల్ కిషన్ చరిత్రను ఉద్యమపాటలుగా,జానపద పాటలుగా మలుచుకోని అక్కడిప్రజలు పాడడం ఆయనయొక్క గొప్పతనాన్ని సాటిచెబుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

కమ్యూనిస్టుపార్టీ సిపిఎం,సిపిఐ లుగా రెండుగా అవతరించినప్పటికీ వారు కేవల్ కిషన్ ను ఆదర్శంగా తీసుకోవడం,సంగారెడ్డిలో నిర్మించిన పార్టీకార్యాలయానికి “కేవల్ కిషన్ భవన్”గా నామకరణంచేసి గౌరవించడమనేది ఆయనయొక్క ఆదర్శవంతమైన,త్యాగపూరిత జీవితానికి నిదర్శనంగా భావించక తప్పనిపరిస్థితి.ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే ఒక మహావ్యక్తి చనిపోతే గోరిలు,సమాధులు అట్టహాసంగా నిర్మిస్తారు.కానీ ఒకగుడి నిర్మించడం అంటే ఎలాంటి వ్యక్తిత్వం గలవారో వేరేచెప్పనక్కరలేదు.కావున ప్రస్తుతపాలకులు ఈ విషయంపై దృష్టికేంద్రీకరించి,తక్షణమే కేవల్ కిషన్ గుడిసమీపంలో నున్న పార్కు ను కేవల్ కిషన్ జ్ఞాపకార్ధంగా అభివృద్ధిపరిచి ఒక పర్యాటక కేంద్రంగా మార్చాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉన్నది.అలాగే కేవల్ కిషన్ ముదిరాజ్ యొక్క జయంతి,వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తూ,హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద మరియు నగరంలోని ప్రధానకూడలిలో కేవల్ కిషన్ యొక్క విగ్రహాల ప్రతిష్టాపన జరిపి,తెలంగాణ ఉద్యమచరిత్రలో భాగంగా,విద్యార్థులకు ఆయన జీవితచరిత్రను పాఠ్యాంశంగా పొందుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## యూరియా కోసం రైతుల వరుస

**రాజంపేట డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో యూరియా కోసం రైతులు తెల్లవారుజాము నుంచే గోదాం వద్ద వరుస కట్టారు. యూరియా కొరత నేపథ్యంలో రైతులు తమ చెప్పులను వరుసగా పెట్టి క్యూలో నిలబడి ఎరువుల కోసం నిరీక్షించారు. గోదాం సిబ్బంది క్యూలో నిలబడిన ఒక్కో రైతుకు రెండు యూరియా బస్తాలను మాత్రమే పంపిణీ చేశారు. రైతుల మధ్య క్రమశిక్షణ పాటిస్తూ పంపిణీ జరగడం గమనార్హం. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు కూడా ప్రత్యేక ప్రాధాన్యం కోరకుండా, రైతులతో సమానంగా క్యూలో నిలబడి యూరియా తీసుకున్నారు. అధికార, సామాన్య రైతుల మధ్య ఎలాంటి తేడా లేకుండా వరుసలో నిలబడటం పలువురి ప్రశంసలు అందుకుంది. యూరియా సమయానికి అందడంతో రైతులు కొంత ఊరట చెందగా, భవిష్యత్తులో ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.





## జనని సిద్ధవ కుటుంబానికి ఆర్థిక సాయం



**రాజంపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన జనని సిద్ధవ గురువారం మృతిచెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ పట్ల రోజా, కృష్ణారావు, ఆర్థిక సాయం అందజేశారు. కష్టసమయంలో కుటుంబానికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించి ఈ సహాయం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు దిలీప్ కుమార్, హొటల్ సిద్ధిరాములు, పిరుక సతీష్, జనని రాజయ్య, వికాజీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చేద్మల్ తాండ నూతన సర్పంచ్‌కు బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు ఘన సన్మానం



**గాంధారి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చేద్మల్ తాండ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన బస్సి దేవిసింగ్‌ను బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరలే తానాజీ రావు మాట్లాడుతూ గ్రామ ప్రజల విశ్వాసంతో ఎన్నికైన బస్సి దేవిసింగ్ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. చేద్మల్ తాండలో మౌలిక వసతులు, త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.నూతన సర్పంచ్ బస్సి దేవిసింగ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచిన గ్రామ ప్రజల ఆశలను వమ్ము చేయకుండా తాండ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బస్సి గోపాల్, బస్సి దర్బార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

**బిక్కనూరు, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలో గురువారం బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ పౌరుషాన్ని పరాక్రమాన్ని పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరో దత్తుడు, పోక్రాన్ అనుపరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు, సుపరిపాలనకు నిలువెత్తు రూపం, భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి 101 వ జయంతి వేడుకలు జరుపుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తామని, వారి ఆశలను నెరవేర్చడానికి అహర్నిశలు పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్, పున్నాల రంజిత్, జిల్లా కోశాధికారి రమేష్, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు 'కుటుంబ భరోసా' ఆర్థిక చేయూత





**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 25. (ప్రజాజ్యోతి)**

అనారోగ్యం మరియు ప్రమాదాల బారిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా 'కుటుంబ భరోసా' సంస్థ తన వంతు సాయం అందిస్తోంది. కామారెడ్డి పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు గురువారం రాష్ట్ర యూనియన్ సహకారంతో జిల్లా మరియు మండల కమిటీల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వివరాల్లోకి వెళ్తే ?కామారెడ్డి టౌన్‌కు చెందిన దీకొండ వెంకటేశం గత కొన్ని నెలల క్రితం పక్షవాతానికి గురై, ప్రస్తుతం ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నారు. అలాగే, వేముల రవికుమార్ అనే వ్యక్తికి కాలు విరగడంతో గత రెండు నెలలుగా పనులకు వెళ్లలేని స్థితిలో పరిమితమయ్యారు. వీరిద్దరి దయనీయ స్థితిని గమనించిన కుటుంబ భరోసా సభ్యులు, ఒక్కొక్కరికి 10,000 రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేశారు.రాష్ట్రవ్యాప్త సేవలలో భాగంగాజిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కుటుంబ భరోసా పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు వందలాది మంది బాధితులకు చేయూతనిచ్చామని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, క్యాషియర్ భూపాల్, పట్టణ అధ్యక్షులు బాలరాజ్, కార్యదర్శి గోపి, క్యాషియర్ ప్రసాద్‌తో పాటు సభ్యులు శ్రావణ్, శమీర్, శ్రీనివాస్, శీను, సంతోష, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా క్రిష్మస్ వేడుకలు

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో పార్థసింహారెడ్డి

**నాగిరెడ్డిపేట్, డిసెంబర్25(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గోపాల్ పేట్ చర్చిలోని క్రిస్మస్ వేడుకల్లో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాస్టర్ లతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన క్రిస్మస్ సభలో మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రపంచానికి శాంతి ప్రేమ సోదర భావాన్ని చాటి చెబుతుందని అన్నారు.జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత భావాలను ఇలాంటి వేడుకలు విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మధ్య స్నేహభావాన్ని మరింత బలపరుస్తాయన్నారు.సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలి.

**బోధన్ డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం అధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సభ్యులు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ మాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు కల్పించిన పని హక్కును కేంద్ర ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందని విమర్శించారు. 2005లో పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ చట్టాన్ని మార్చడం ద్వారా గ్రామీణ పేదలు, మహిళలు, కార్మికుల హక్కులను మోడీ ప్రభుత్వం దూరం చేస్తోందన్నారు. కొత్త ప్రతిపాదిత చట్టం గ్రామీణ ధనికుల ప్రయోజనాలకు అనుకూలంగా ఉందని, వ్యవసాయ సీజన్‌లో కీలక సమయంలో పనులు లేకుండా నిబంధనలు పెట్టడం అన్యాయమన్నారు. అలాగే రాష్ట్రాలపై భారం పెంచుతూ కేంద్రం తన వాటాను తగ్గించుకోవడం ద్వంద వైఖరికి నిదర్శనమన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎడపల్లి మండల నాయకులు కే.సుదర్శన్, కే.హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**బోధన్ డిసెంబర్ 25(ప్రజాజ్యోతి)**

బోధన్ పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పర్యటించారు. మురికి కాల్వల సమస్యల కారణంగా మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోందని కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పట్టణ పారిశుద్ధ్య పరిస్థితులపై మున్సిపల్ ఇంజినీర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**ఇందల్వాయి, డిసెంబర్ 25,( ప్రజా జ్యోతి న్యూస్):**

మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఇందల్వాయి గ్రామంలో గురువారం తన జన్మదిన వేడుకల సందర్బంగా షేక్ నిసార్ అహ్మాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షించడానికి రక్తం దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన వారు అవుతామణి అన్నారు. ఒకరు రక్తదానం చేయడం వల్ల ఆరుగురిని ప్రాణ ప్రయా స్థితి నుండి కాపాడవచ్చని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్,భైరి రవి, సంజీవ్, సంతోష్, రవి, సత్యనారాయణ, రాము, గంగాధర్, నవీన్, షాంబు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**బోధన్ డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వం పేద, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలను అమలు చేస్తోందని ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు నిరంతరం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. గురువారం బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 127 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పేద కుటుంబాల వివాహాలకు ఈ పథకాలు ఎంతో భరోసానిస్తున్నాయని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తాసిల్దార్ విట్టల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగా శంకర్, నాయకులు సంజీవ్ రెడ్డి, రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

